# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

ఏప్రిల్ 1, 2013

## పత్రికా ప్రకటన

మధ్య మహారాష్ట్రలోని కరువు పీడిత ప్రాంతాలలో రెండు రోజుల పర్యటన సందర్భంగా బీజేపి జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగు గారు ఈ రోజు ఔరంగాబాదు చేరుకొన్నారు. తన ప్రయాణాన్ని ఔరంగాబాదు జిల్లా నుండి ప్రారంభిస్తూ శ్రీ సింగు గారు రైతులను, ఇతరులను కలిసారు, వారు ఆ ప్రాంతంలో దిగజారుతున్న కరువు పరిస్తితులను ఆయనకు వివరించారు.

చారా చావని, పింప్రి ప్రాంతాలలో రైతులనుద్దేశించి మాట్లాడుతూ, శ్రీ సింగు గారిలా అన్నారు, కరువు పీడిత ప్రాంతాలలో నివసిస్తున్న రైతులు వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. మహారాష్ట్రలో 11000 గ్రామాలకు పైబడా కరువు వలన దెబ్బతిన్నాయి, 3500 గ్రామాలలో పంటకు నష్టం వాటిల్లింది.

కరువుపీడిత ప్రాంతాలలో నివసిస్తున్న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, బీజేపి అధ్యక్షులు రైతులకు పెట్టుబడి రాయితీ, ఉచితంగా విత్తనాలు, ఎరువులపై రాయితీలు, డ్రిప్ ఇరిగేషన్ వసతులపై పూర్తి రాయితీని రెండు సంవత్సరాల పాటు అందచేయాలని కోరారు. రైతులకు మరలా వడ్డీలేని వ్యవసాయ రుణాలను కల్పించాలి, పశువులకు సరైన ఆహార సదుపాయాలను కూడా కల్పించాలి, అని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు సహాయం సరిపోదని చెబుతూ, శ్రీ సింగు ఇలా అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 1200 కోట్ల కరువు సహాయం సరిపోదు, ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వమే దీనికి రూ. 1800 కోట్లు కావాలని కోరింది. కరువు సహాయక చర్యలకోసం కేటాయింపులను పెంచాలనీ, వాటి అమలును సరిగ్గా పర్యవేక్షించడం కోరకు ఒక కేంద్ర బృందాన్ని నియమించాలనీ, ఆయన కోరారు.

రాష్ట్రంలో వ్యవసాయ నీటిపారుదల ప్రాజెక్టుల్లో పెరిగిపోయిన లంచగొండితనానికి పాలకులే బాధ్యులని చెబుతూ, శ్రీ సింగు గారిలా అన్నారు, ఎన్నో గొప్ప వ్యవసాయ నీటిపారుదల ప్రాజెక్టుల అమలులో రూ. 70,000 కోట్ల కుంబకోణాలకు పాల్పడ్డారు, గత పదేండ్లలో 0.1 శాతం భూమిని కూడా రాష్ట్రంలోని పంట పొలాల లెక్కల్లో చేర్చలేకపోయారు.

కరువు పీడిత ప్రాంతాలలో తరుగుతున్న నీటిమట్టాన్ని గురించి చింతను వ్యక్తంచేస్తూ ఆయనిలా అన్నారు, రాష్ట్రం మహారాష్ట్ర నీతి వనరుల నియంత్రణ అధికారాల చట్టాన్ని (ఎం.డబ్ల్యు.ఆర్.ఆర్.ఎ.) అనుమతించినప్పటికీ, అది నీతి వనరులను రైతులు, గ్రామీణ పేదలు, సామాన్యుడి నుండి మరలించడాన్ని ఆపలేకున్నది. ఈ దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఎం.డబ్ల్యు.ఆర్.ఆర్.ఎ. యాక్టును సవరించాల్సిన అవసరంఉన్నది.

కరువు రైతులను, గ్రామీణ పేదలను వారి జీవనోపాదికి దూరం చేసింది, దానితో ఎక్కువ మంది పట్టణాల బాట పడుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు, ప్రభుత్వం ఎం.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. పరిదిని పెంచి దానిని వ్యవసాయానికి కూడా వర్తించేట్టు చేయాలి, అని ఆయన కోరారు.

మహారాష్ట్ర లోని కరువు విషయాన్ని పార్లమెంటు ఉభయసభల్లో కూడా చర్చకు తీసుకొస్తామని శ్రీ సింగు రైతులకు హామీ ఇచ్చారు.

**(ఒ.పి. కోహ్లి)**

కేంద్ర కార్యాలయ అధికారి